## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" అర్జీలను

# తక్షణమే పరిష్కరించాలి

- రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రధాన కేంద్రాలలో
- పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- కళ్యాణదుర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం



**అనంతపురం, నవంబర్ 25 నవభూమి** కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్.డి.టి ఎకాలజీ సెంటర్ లో సోమవారం కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ కు సంబంధించి నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితరులు అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో వసంత బాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష, డిపిఓ నాగరాజు నాయుడు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 662 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోగా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని, ఆన్లైన్లో ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై డిఆర్ఓ ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ కి సంబంధించి ఆర్.డి.టి ఎకాలజీ సెంటర్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇందులో 121 శాఖల అధికారులు పాల్గొనడం జరిగిందన్నారు. జిల్లాస్థాయితోపాటు ప్రత్యామ్నాయంగా క్షేత్రస్థాయిలోనూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, తదితర మండలాల నుంచి రైతులు జిల్లా స్థాయికి రావడం గమనించి కళ్యాణదుర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నిరుపేద కుటుంబాల ప్రజలు, రైతులు అనంతపురం వరకు రావడానికి కష్టం అవుతుందని, ఈ కార్యక్రమం ద్వారా వారి వద్దకే జిల్లా యంత్రంగాన్ని తీసుకొచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే అనంతపురం, గుంతకల్లు రెవెన్యూ డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇప్పుడు కళ్యాణదుర్గం డివిజన్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రధాన కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని కొన్ని మండలాలలో ఎక్కువ సమస్యలు వస్తున్నాయని, అందులో సిస్టమిక్ సమస్యలు ఉన్నాయా అనేది చూస్తున్నామని, సమస్యలపై వీఆర్వో స్థాయి నుంచి మానిటర్ చేస్తున్నామన్నారు. సమస్యలకు సంబంధించి రిపోర్టులు వెంటవెంటనే రావడంలేదని, ఇందుకు సంబంధించి చూస్తే విఆర్వోలు 50 శాతం మాత్రమే అటెండెన్స్ వేస్తున్నారని, ఈ విషయమై జాయింట్ కలెక్టర్ రెండు వారాల నుంచి ప్రత్యేక దృష్టి పెట్టి సమీక్ష చేయడం వల్ల దీనికి సంబంధించిన నివేదికలు త్వరలో జిల్లా కేంద్రానికి రావాలన్నారు. జిల్లా అధికారులు జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని, దూరం ఉన్న హాస్టల్స్, పాఠశాలలు, ఇలా అన్ని తనిఖీ చేయాలనే ఈ కార్యక్రమాన్ని డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతివారం 400 దాకా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీలు వస్తున్నాయని, వాటిలో సిస్టమిక్ సమస్యలు ఉన్నాయని, కొన్ని ఆక్రమణల సమస్యలు ఉన్నాయని, ఇందులో తహసిల్దార్, ఎస్హెచ్ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) ఫర్మ్ ద యాక్ట్ చేయాలని, ఆన్లైన్లో పేర్లు మార్చడం, లాంటి సమస్యలు ఉన్నాయని, ఇలాంటి సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రెవెన్యూ శాఖ సిసిఎల్ఏ అధికారులు కఠినమైన సూచనలను కలెక్టర్లకు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో జాయింట్ కలెక్టర్, ఆర్డీవోల మీద బాధ్యతలు పెట్టడం జరిగిందని, రెవెన్యూ సమస్యలు ఎక్కువ వస్తున్నాయి కాబట్టి వాటిని పరిష్కారం చేయాలన్నారు. లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్ కావాలి, ఆన్లైన్లో పేర్లు ఎలా లెక్కిస్తారు, మ్యుటేషన్, తదితర అంశాలపై ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు అధికారులకు టెక్నికల్ సమస్యలపై 'అనంత అభ్యాసం' పేరుతో ప్రతి శనివారం 2 గంటల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి ప్రజా సేవలను మరింత బాగుపరిచే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కింద బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞకు సంబంధించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఫిషరీస్ డిడి శ్రీనివాస నాయక్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలిం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిసి వీర్రాజు, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డీఈవో ప్రసాద్ బాబు, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, ఎస్ఈ పీఆర్ సలీం, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డిసిఓ అరుణకుమారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఆయా శాఖల డివిజన్ స్థాయి అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.


నవభూమి
జిల్లా అనుబంధం
26 నవంబర్,2024 మంగళవారం | పేజీలు:3
www.epaper.navabhoomi.in


## రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోను గాంధీ కుటుంబానికి

# బహ్మారథం పడతారు

- దెందులూరు అసెంబ్లీనియోజకవర్గఇన్చార్జి కన్వీనర్ ఆలపాటినరసింహమూర్తి
- ప్రియాంక గాంధీ రికార్డ్ సృష్టించారు



**దెందులూరు నవంబర్ 25 నవభూమి** కాంగ్రెస్ పార్టీ అంటే నమ్మకం నిజాయితీ సోనియాగాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టనున్నారని కాంగ్రెస్ పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి అన్నారు. సోమవారం దెందులూరు నియోజకవర్గంలోని మండూరులోని నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నియోజవర్గ అధ్యక్షులు ఆలపాటి ఆర్ వి చౌదరి లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి మాట్లాడుతూ వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ 4 లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిచారని ఇది సోనియాగాంధీ కుటుంబం మీద ఉన్న దేశ ప్రజల నమ్మకమని అన్నారు. ప్రియాంక గాంధీకి 6,22,338 ఓట్లు, సీపీఐ అభ్యర్థి సత్యన్ మొకెరికి 2,11,407 వచ్చాయి. బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ 1,09,939 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారని అన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానం నుంచి విజయం సాధించిన రాహుల్ గాంధీకి వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లతో ప్రియాంక గాంధీ గెలిచారని ఎవరు ఎన్ని కలలు కన్నా ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హెూదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ రెడ్డికి ఆలపాటి నరసింహా మూర్తి బొకేను అందజేసి ప్రియాంక గాంధీ భారీ మెజార్టీతో గెలిచినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## భాష్యంలో వ్యాయామం..

# ఆరోగ్యానికి దేవుడిచ్చిన వరం



# ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు

## ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలి



**దెందులూరు నవంబర్ 25 నవభూమి** ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పై అవగాహన కలిగి దాని నియంత్రణ, నివారణకు కృషి చేయాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పి బాలాజీ అన్నారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు ఏలూరు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ( హెచ్ఐవి, టిబి, ఎస్ టి ఐ, హెపటైటిస్ బి, సి) ఇశ్చిత్ అనే కార్యక్రమము లో బాగంగా ఏలూరు సబ్ జైల్ లో ఉన్న ప్రిజనర్స్ అందరికీ హెచ్ఐవి/ఎయిడ్స్ టి.బి మరియు సుఖవ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. అనంతరం ఉచితంగా హెచ్ఐవి, టీబీ, సిఫిలిస్, హెపిటైటిస్-బి, హెపిటైటిస్-సి పరీక్షలు నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమములో బాగంగా జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పి. బాలాజీ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ తమ జీవితంలోనికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పి. బాలాజీ, జిల్లా జైల్ సూపరింటెండెంట్ సిహెచ్ ఆర్ వి స్వామి, ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్ కొత్తపల్లి వినోద్ కుమార్, ఐసిటిసి సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సంస్థ ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

## విద్య మాత్రమే రాష్ట్రానికి అభివృద్ధి సూచన

**దెందులూరు నవంబర్ 25 నవభూమి** దేశం గాని రాష్ట్రం గాని అభివృద్ధి చెందాలంటే విద్యతో మాత్రమే అభివృద్ధి సాధ్యమని విద్యాభివృద్ధికి మానవతా స్వచ్ఛంద సంస్థ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని మానవతా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. సోమవారం హనుమాన్ జంక్షన్ లోని మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సహకారం ఈరోజు ఉదయం మానవత హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో వీరవల్లి వాస్తవ్యులు రాజవరపు శివనాగ నరేంద్ర కుమార్తె నందిని దేవి రెండవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థినికి రూ 5000 వేల రూపాయలు ఆర్థిక సహకారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు జయరామచంద్రరావు కృష్ణాజిల్లా కోశాధికారి జెవివి సత్యనారాయణ పూర్వ అధ్యక్షులు రాజేశ్వరరావు సుబ్బాచారి. తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# కార్తీక వన సమారాధన

**దెందులూరు నవంబర్ 25 నవభూమి** కాపు కులస్తులు విద్య. వైద్యం. పారిశ్రామిక .సేవ.రాజకీయ ఏ రంగంలో ఉన్నప్పటికీ మరింత అభివృద్ధి చెంది కాపు కులస్తుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలని కాపు సంక్షేమ సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీరాములు అన్నారు. దెందులూరు నియోజకవర్గం లోని వేగివాడ సమ్మెట నాగేశ్వరావు తోటలో శ్రీకృష్ణ దేవరాయ కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం వన సమారాధన కార్యక్రమాన్ని శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు తిరుపతి వాసు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు. జనసేన వీర మహిళా నాయకురాలు కొఠారు లక్ష్మి. కాపు సంక్షేమ సేవా సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీరాములు. కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర సలహాదారు మెట్టపల్లి చంద్రశేఖర్. ఏలూరు జిల్లా కాపు సేవా సంఘం అధ్యక్షులు పూజారి నిరంజన్ రావు. ఏలూరు నగర అధ్యక్షులు వాసా రాజు. తదితరుల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వన సమారాధన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా సంప్రదాయబద్ధంగా సాహపంక్తి భోజనాలు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున శ్రీకృష్ణ సంక్షేమ సేవా సంఘం నాయకులతోపాటు కాపు కులస్తులు వేగివాడ. పెదవేగి. దెందులూరు. పెదపాడు. ఏలూరు రూరల్ తో పాటు పలు మండలాలకు చెందిన జన సైనికులు పలు పార్టీలకు చెందిన వారు కాపు కులస్తులు పాల్గొన్నారు







# భాష్యంలో వ్యాయామం..ఆరోగ్యానికి దేవుడిచ్చిన వరం

**ఆదోని,డిసెంబర్ 25(నవభూమి ప్రతినిధి):** వ్యాయామం మన శారీరక ఆరోగ్యానికి, మానసిక శ్రేయస్సుకు ఎంతో అవసరమైన ప్రక్రియ అని భాష్యం విద్యా సంస్థల సీఈఓ బెల్లంకొండ అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం వ్యాయామం దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామం గురించి విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో అవగాహన పెంచడానికి, ఆరోగ్యకరమైన జీవితాన్ని పెంపొందించడానికి భాష్యం విద్యా సంస్థల్లో వ్యాయామం కొరకు ప్రత్యేకంగా ఒక పీరియడ్‌ను కేటాయించామన్నారు. వ్యాయామం ద్వారా శరీరాన్ని శక్తివంతంగా చేసుకోవడమే కాకుండా, మనసును ప్రశాంతంగా ఉంచడం కూడా సాధ్యమవుతుందన్నారు. ఈ ఆవశ్యకతను తెలియజేయడం కోసం ప్రతి సంవత్సరం వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుతున్నామని బెల్లంకొండ అనిల్‌కుమార్ తెలిపారు. ప్రిన్సిపాల్ సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ రోజుల్లో వివిధ యోగాసనాలు, వ్యాయామాలు మరియు ఆరోగ్య చర్చల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో తెలుసుకోవడానికి ప్రజలు ఆసక్తి కనపరుస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కనీసం ముప్పయి నిమిషాలు వ్యాయామానికి కేటాయించాలన్నారు. వ్యాయామ పద్ధతుల గురించి చర్చలు, వర్క్‌షాపులు నిర్వహించాల్సిన అవసరం కూడా ఎంతయినా ఉందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ భార్గవపవన్ మాట్లాడుతూ యోగాసనాలు, మెడిటేషన్ వంటి కార్యక్రమాలు నేటి జీవన శైలి మనుష్యులకు అవసరం అన్నారు. లిటిల్ ఛాంప్స్ ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ వ్యాయామం మనస్సును నెమ్మదింపజేసి, ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పవిత్ర మాట్లాడుతూ శారీరక ఫిటెనెస్ మనలో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందన్నారు. మరో పీఈటీ శంకర్ మాట్లాడుతూ వ్యాయామం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఆచారి మాట్లాడుతూ వ్యాయామం చేస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కాగా వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పీఈటీలు పవిత్ర, శంకర్‌లను విద్యార్థుల కరతాళధ్వనుల మధ్య ప్రిన్సిపాల్ సురేంద్రబాబు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.






# గుండుగోలను బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయండి

## గుండుగొలను వంతెన సాధన కమిటీ కన్వీనర్ సుమన్ బాబు డిమాండ్



**దెందులూరు నవంబర్ 25 నవభూమి** ఏలూరు జిల్లా భీమడోలు మండలం గుండుగొలను ప్రధాన రహదారి వంతెన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని వంతెన సాధన కమిటీ కన్వీనర్ టి. సుమన్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం గుండుగొలను గ్రామంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వంతెన నిర్మాణం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా ఇంకా నత్తనడకన నిర్మాణం సాగుతోందన్నారు. కాంట్రాక్టర్లు, హైవే అధికారులు కాలువలో నీటి ప్రవాహం సమస్య, భారీ క్రేన్లు దొరకటం లేదనే వంకతో, సమన్వయ లోపంతో నిర్మాణం ఆలస్యం అవుతోందని ఆరోపించారు. వాస్తవానికి గోదావరి కాలువ కట్టినా లేదా కట్టకపోయినా ఇరిగేషన్ శాఖ ద్వారా తెచ్చిన భారీ తూరలు కాలువలో ఏర్పాటు చేసి దానిపైన రహదారిని వెంటనే నిర్మించి ఇప్పటికే రెడీ అయిన దిమ్మెలు పిల్లర్స్ మీద క్రేన్ల సహాయంతో వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. ఈ వంతెన వలన కేవలం గుండుగొలను గ్రామ ప్రజలే కాకుండా కొల్లేరు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానిక ప్రజల అవసరాలను, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కాంట్రాక్టర్లు, హైవే అధికారులు తక్షణమే వంతెన నిర్మాణం పూర్తి చేయాలని సుమన్ బాబు కోరారు. ఈ నిర్మాణ ం త్వరగా పూర్తయితే కొల్లేరు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు ఉండవని విద్యార్థులు రైతులు చేపల చెరువుల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో త్వరితగదున బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని గుండుగోలను గ్రామంతో పాటు శివారు గ్రామాల ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు

# గోపన్నపాలెంలో ఘనంగా వ్యాయామ విద్యా దినోత్సవం

**దెందులూరు నవంబర్ 25 నవభూమి** వ్యాయామ విద్యలో శరీర ధృఢత్వంతో పాటు ఆరోగ్యం దాగి ఉందని సీనియర్ వ్యాయమా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎరుకుల సాంబశివరావు అన్నారు. సోమవారం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ఆవరణలో ప్రపంచ వ్యాయామ విద్యా దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియల్ ఆధ్వర్యంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ సి బగ్ ఫాదర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా మరియు ఫాదర్ ఆఫ్ మోడరన్ ఒలంపిక్స్ ఇన్ ఇండియా అయిన వారి జన్మదినాన్ని పురస్కరించుకొని వ్యాయామ విద్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఈ సాంబశివరావు మరియు ఏలూరు కోకో మరియు కబాడీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు స్టాప్ ప్రిన్సిపల్ గారైన డాక్టర్ ఎస్ న తనియల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఈ దినము యొక్క ఇంపార్టెన్స్ గురించి తెలియజేశారు అలాగే రిటైర్డ్ పి ఈ టి సాంబశివరావు ని ఘనంగా సత్కరించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రత్నబాబు, సాయి కోటి మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది



### ఘనంగా ఏపీ రాష్ట్ర గౌడ్ సంఘీయుల ఆధ్వర్యంలో

# కార్తీక వన సమారాధన

- ◆ రాష్ట్రస్థాయి గౌడ వన సమారాధనకు తరలివచ్చిన వేలాది మంది గౌడజనులు







**దెందులూరు నవంబర్ 25 నవభూమి** గౌడ కులస్తులు ఏ రంగంలో ఉన్నప్పటికీ వారి అభివృద్ధి సంక్షేమానికి గౌడ్ కులస్తులు అందరం కలిసి మిగతా కులాలను గౌరవిస్తూనే మన గౌడ కులస్తుల విద్యా .వైద్య. రాజకీయ .సేవా పారిశ్రామిక అన్ని రంగాల వారికి సహాయ సహకారాలు అందిద్దామని గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు సాంబశివ ఇంజనీరింగ్ అధినేత పామర్తి రంగారావు.గౌడ సంఘం స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ గీత బంధు సేవా ట్రస్ట్ చైర్మన్ వీరంకి రంగారావు. రాష్ట్ర గౌడ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు. జాతీయ గౌడ సంఘం నాయకులు. పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ్ సంఘం అధ్యక్షులు. ప్రస్తుత ఏపీ గౌడ్ సంఘం ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చలమోలు అశోక్ గౌడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పోన్నురు నియోజకవర్గం లోని వడ్లమూడి లో రాష్ట్ర స్థాయి కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీ ఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు. పొన్నూరు స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర . వేలాదిమంది గౌడ కులస్తుల.గౌడజనుల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గౌడ సంఘీయుల వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిక్కిం రాష్ట్ర పోలీస్ డిజిపి అత్తిలి సుధాకర్. గుంటూరు జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షులు తుళ్లూరి శ్రీనివాసరావు.(పసి) తదితరులు మాట్లాడుతూ గౌడ కులస్తుల తో పాటు అన్ని బీసీల కులాల వారు ఐక్యతతో ఉంటే రాజ్యాధికారం బీసీలకు సాధ్యమవుతుందని అన్నారు. మన అన్ని కులాలను గౌరవిస్తూనే గౌడ్ కులాల అభివృద్ధి సంక్షేమానికి అందరం కలిసి పని చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సామూహిక సంభక్తి భోజనాలను అందరూ కలిసి నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధూళిపాల నరేంద్ర . సిక్కిం రాష్ట్ర పోలీస్ మాజీ డిజిపి అత్తిలి సుధాకర్. గౌడ సంఘం ముఖ్య నాయకులు చలమోలు అశోక్ గౌడ్ లతోపాటు పలురు గౌడ సంఘం నాయకులతో కలిసి బహుమతులను అంద జేశారు. పలువురు ప్రముఖులు.గౌడ సంఘం నాయకులు. గౌడ సంఘీయులు వేలాదిమంది పాల్గొన్నారు

# రుచికి శుచికి మారుపేరు 'ఎస్ఎస్ ఏ బిరియాని'

- ◆ ఎస్ఎస్ఏ బిరియాని సెంటర్‌ని ఆదరిస్తున్న కస్టమర్ అందరికీ ధన్యవాదాలు
- ◆ నాణ్యమైన బిరియాని అందించడమే హోటల్ షబ్బీర్ లక్ష్యం
- ◆ ఎస్ఎస్ఏ బిరియాని సెంటర్ అధినేత షబ్బీర్
- ◆ హోటల్ షబ్బీర్ ఘనంగా 13వ వార్షికోత్సవం



**నెల్లూరు,నవంబర్ 25, (నవభూమి)::** రుచికి రుచికి మారుపేరు ఎస్ఎస్ ఏ బిరియాని సెంటర్ హోటల్ షబ్బీర్ అని,కస్టమర్లకు నాణ్యమైన చికెన్,మటన్ బిరియానిలు అందించడమే ఎస్ఎస్ ఏ బిరియాని సెంటర్ హోటల్ షబ్బీర్ లక్ష్యం అని, హోటల్ షబ్బీర్ ను ఆదరిస్తున్న కస్టమర్ లందరికీ ఎస్ఎస్ ఏ బిరియాని సెంటర్ అధినేత షబ్బీర్ ధన్యవాదాలు తెలియజేశారు.నెల్లూరు నగరంలోని చేపల మార్కెట్ దగ్గర ఉన్న ఎస్ఎస్ ఏ బిరియాని సెంటర్ హోటల్ షబ్బీర్ 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎస్ ఏ బిరియాని సెంటర్ అధినేత షబ్బీర్ మాట్లాడుతూ పలు రకాల బిరియాని వంటల రంగంలో తనకు 22 సంవత్సరాల అనుభవం ఉందని.. కస్టమర్లు రుచులు నచ్చి మటన్,చికెన్ బిరియానిలు తినే విధంగా నాణ్యమైన మటన్,చికెన్ బిరియానిలు అందిస్తూ.. ఎస్ఎస్ ఏ బిరియాని సెంటర్ ను కస్టమర్లు ఆదరిస్తున్నారు. ఈ బిరియాని సెంటర్ నుంచి సౌదీ,దుబాయ్, కువైట్,అమెరికా వివిధ దేశాలలకు కూడా ఎస్ఎస్ ఏ బిరియాని వెళ్తుందన్నారు.ఈ బిరియాని సెంటర్ లో పాట్ బిరియాని,జంబో ప్యాక్,ఫ్యామిలీ ప్యాక్ అందుబాటులో ఉందన్నారు.అంతే కాకుండా క్యాటరింగ్, స్విగ్గి,జొమాటో ఆన్లైన్ సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు.హోటల్ షబ్బీర్ ఎస్ఎస్ ఏ బిరియాని సెంటర్ ను ఆదరిస్తున్న కస్టమర్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



## తిమ్మన్నగూడెం నుండి శబరికి బయలుదేరిన అయ్యప్ప మాలదారులు



**దెందులూరు నవంబర్ 25 నవభూమి** అయ్యప్ప మాలధారులు 45 రోజులు పాటు కటోర ఉపవాస దీక్ష చేస్తూ అయ్యప్ప దీక్ష ముగించుకుని అయ్యప్ప గురు స్వాములు శబరి బయలుదేరి వెళ్లారు. మండలంలోని చల్ల చింతలపూడి శివారు తిమ్మన్నగూడెం శ్రీగోపాలకృష్ణ ఆలయం నుండి అయ్యప్ప స్వాములు ఇరుముడితో శబరిమల కి బయలుదేరి వెళ్లారు

## పూర్వ వలంటీర్ల మాటలు నమ్మి మోసపోకండి

### టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా



**రేణిగుంట,నవంబర్25(నవభూమి):** కొందరు గ్రామ వాలంటీర్లు గత ప్రభుత్వానికి విధేయులుగా నేటికీ వ్యవహరిస్తూ ప్రస్తుత కుటమి ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలు విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు వైకాపా నాయకులు చేతిలో కీలుబొమ్మలా వ్యవహరిస్తూ మహిళలను మోసాలు గురి చేస్తున్నారని రేణిగుంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా పలువురు నాయకులు తీవ్ర స్థాయిలో ఖండించారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తెలిపిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా 19 సంవత్సరాలు వయసు నుండి 59 సంవత్సరాలు వయసు కలిగిన ప్రతి మహిళకు ప్రతి నెల 1500 రూపాయలు అందిస్తామని ఇచ్చిన పథకాన్ని ఆసరాగా చేసుకుని కొందరు పూర్వ వాలంటీర్లు తపాలా శాఖలో ఖాతా తెరుచుకున్న వాళ్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని నమ్మబలుకుతూ కొందరు మహిళల దగ్గర భారీ మొత్తంలో నగదు వసూలు చేస్తున్నారని పలువురు టిడిపి నాయకులు ఫిర్యాదులు అందడంతో స్పందించిన రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకం సంబంధించి ఎటువంటి అధికారిక ఆదేశాలు ఇవ్వలేదు కనుక మహిళలు అందరూ కొందరు పూర్వ వాలంటీర్లు అసత్య మాటలు నమ్మకండి అని తెలిపారు. ఏదేమైనాప్పటికీ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు మహిళలకు ముందస్తు సమాచారం అందిస్తారని తెలిపారు. కొందరు పూర్వ వాలంటీర్లు చేసే ఈ అసత్య అనధికారి కార్యక్రమాలకు ప్రజలు ఎవరు నమ్మి మోసపోకండి అని తెలిపారు.

## వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన..ఎంపీడీవో రాజ్యలక్ష్మి

**మేదరమెట్ల, నవంబర్ 25 (నవభూమి)** మేదరమెట్ల గ్రామంలో సోమవారం నాడు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ఎంపీడీవో రాజ్యలక్ష్మి వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో గ్రామంలో మానవహారం ఏర్పాటు చేసి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామస్తులకు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %వీజూ% పున్నయ్య, సర్పంచ్ ఎలిశమ్మ, ఉప సర్పంచ్ దుర్గారావు,%జూ% లక్ష్మీకాంత్, వార్డ్ నెంబర్ సర్దార్ ఖాన్, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్రజలందరికీ అందుబాటులో

# ‘హర్ష డెంటల్ కేర్’

- నెల్లూరులో మొట్టమొదటిసారిగా హర్షడెంటల్ కేర్
- హర్ష డెంటల్ కేర్ ప్రారంభం సందర్భంగా ఉచిత కన్సల్టెంట్
- ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- హర్ష డెంటల్ కేర్‌ను ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్











**నెల్లూరు,నవంబర్ 25,(నవభూమి)::** నెల్లూరు జిల్లా ప్రజలందరూ అందుబాటులో ఉండే విధంగా నెల్లూరు నగరంలోని బట్వాడిపాలెం సెంటర్ దగ్గర నూతన హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ ని ప్రారంభించామని.. ప్రారంభం సందర్భంగా డాక్టర్ ఫీజు లేకుండా ఎక్రేలలో 30శాతం రాయితీ అందిస్తున్నామని.. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రూట్ కెనాల్ స్పెషలిస్ట్ డాక్టర్ పి శ్రీ హర్ష,కాస్మటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ బి కృష్ణ స్వాతి కోరారు. నెల్లూరు నగరంలోని బట్వాడిపాలెం సెంటర్ దగ్గర నూతన హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని.. రూట్ కెనాల్ స్పెషలిస్ట్ డాక్టర్ పి శ్రీ హర్ష,కాస్మటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ బి కృష్ణ స్వాతి, బంధుమిత్రులతో కలిసి హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ ను అట్టహాసంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి రూట్ కెనాల్ స్పెషలిస్ట్ డాక్టర్ పి శ్రీ హర్ష,కాస్మటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ బి కృష్ణ స్వాతి పుష్పగుచ్ఛం అందజేసి.. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్యాధునిక పరికరాలతో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ ను ఏర్పాటు చేసిన రూట్ కెనాల్ స్పెషలిస్ట్ డాక్టర్ పి శ్రీ హర్ష,కాస్మటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ బి కృష్ణ స్వాతిలను అభినందించారు. రాబోయే రోజుల్లో మరెన్నో హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ బ్రాంచులు ప్రారంభించాలని ఆకాంక్షించారు. రూట్ కెనాల్ స్పెషలిస్ట్ డాక్టర్ పి శ్రీ హర్ష మాట్లాడుతూ హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ ప్రారంభానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కర్నూలు, మంత్రాలయం,ఆదోని,ఎమ్మిగనూరు నగరాలలో హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ లు ఉన్నాయని,నెల్లూరు నగరంలో మొట్టమొదటిసారిగా బట్వాడిపాలెం సెంటర్ దగ్గర నూతన హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. డెంటల్ కేర్ రంగంలో సుమారు పది సంవత్సరాల అనుభవం ఉందని.. ప్రజలకు సరసమైన ధరకే వైద్యం అందించాలనే ఉద్దేశంతో నెల్లూరు నగరంలో హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ ను ప్రారంభించామన్నారు. నెల్లూరు జిల్లా ప్రజలందరూ హర్ష డెంటల్ కేర్%ు% రూట్ కెనాల్ సెంటర్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మొహమ్మద్ జాకీర్,అశోక్,డెంటల్ కేర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### మర్యాదపూర్వకంగా వైయస్ షర్మిల రెడ్డి కలిసిన

## అయితా బత్తుల సుభాషిని కుమార్ సింగ్




**అమలాపురం .నవంబర్24.( నవభూమి ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ అయితా బత్తుల సుభాషిని కుమార్ సింగ్ హైదరాబాదు లోటస్పాండ్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పూల బొకే తో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు కార్యకర్తలను. ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించే విధంగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని ప్రజా వ్యతిరేక సమస్యలపై పోరాడి ప్రజల వెంట ఉండాలని ప్రతి ఇంట కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయటమే మన ధ్యేయం అని. వైయస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం . అయితా బత్తుల సుభాషిని కుమార్ సింగ్ కి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

# అందరివాడు అంబికా లక్ష్మీనారాయణ

- గత 35 సంవత్సర రాల నుంచి రాజకీయాల్లో పోరాటం
- 2024లో అనంతపురం ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిచిన అంబికా
- గత ఆరునెలల నుంచి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో విస్తృత పర్యటన
- ఎన్నో అభివృద్ధి పనులకు ఎంపీ అంబికా శ్రీకారం
- అనంతపురం జిల్లాను ఇండస్ట్రియల్ హబ్బుగా మార్చడానికి ప్రయత్నాలు
- అంబికా ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు












**అనంతపురం బ్యూరో నవంబర్ 25నవభూమి** రాజకీయాల్లో రాణించాలంటే మనిషికి ఓర్పు, సహనం, మంచితనం, అందరితో సఖ్యతతో మెలగడం ఉంటే తప్ప రాజకీయాల్లో రాణించలేరు అనే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అని చెప్పవచ్చు. అయితే కొంతమందికి అదృష్టం వల్ల కొంత సమయంలోనే రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు వెళ్తారు. అయితే రాజకీయాల్లో ఓర్పు, సహనం మంచితనం లేకపోతే రాజకీయాలు చేయలేక కొంతమంది ప్రజాప్రతినిధులు టక్కున మెర్సీ అలా వెళ్ళిపోతారు. అయితే అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గత 35 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉంటూ పోరాటం చేస్తూ ప్రజా ప్రతినిధిగా కావాలనే పట్టుదలతో గత గత 35 ఏళ్లుగా రాజకీయ పోరాటం చేసిన అంబికా లక్ష్మీనారాయణకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గత సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ కు అవకాశం ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలిచిన అంబికా లక్ష్మీనారాయణ సమీప ప్రత్యర్థి మాల గుండ్ల శంకరనారాయణ పై అత్యధిక మెజార్టీతో ఒక లక్ష 88 వేల మెజార్టీతో ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణ గత సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించారు. అప్పటినుంచి అనంతపురం పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలతో సఖ్యతగా ఉంటూ అనంతపురం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల్లో వివిధ అభివృద్ధి పనులకు ఎంపీ అంబికా శ్రీకారం చుట్టారు. అంబికా లక్ష్మీనారాయణ రాజకీయ జీవితం గురించి ఒక సారి పరిశీలిస్తే అంబికా లక్ష్మీనారాయణ శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం ప్రాంతానికి చెందినవారు. మొదట రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ వీరాభిమానిగా ఉంటూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు కు అభిమానిగా ఉంటూ నందమూరి తారక రామారావు హిందూపురం శాసనసభ సభ్యులుగా గెలవడానికి అంబికా లక్ష్మీనారాయణ టిడిపి తరఫున విస్తృత ప్రచారం చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత కొన్ని కారణాల వల్ల 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో ఆ ప్రాంత అభివృద్ధి కోసం అంబికా లక్ష్మీనారాయణ వైయస్ రాజశేఖర్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2009లో కాంగ్రెస్ పార్టీ హిందూపురం అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ తర్వాత హిందూపురం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా పని చేశారు. ఆ తర్వాత 2014లో రాష్ట్ర విభజన జరగడంతో అంబికా లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి 2014 జనవరి 26వ తేదీన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హిందూపురం నియోజకవర్గం నుంచి 200 కార్లలో, 16 బస్సుల్లో భారీ ఎత్తున హిందూపురం నుంచి హైదరాబాద్ కు వెళ్లి చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి పార్టీలో చేరినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత 2014లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అంబికా లక్ష్మీనారాయణకు రాష్ట్ర హౌసింగ్ చైర్మన్గా అవకాశం కల్పించారు. అప్పటినుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటూ తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అంబికా ఎంతో కృషి చేసినట్లు తెలుస్తోంది. 2019 నుంచి 2024 వరకు ప్రతిపక్షంలో వైసిపి ప్రభుత్వంచేసిన వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేస్తూ ఎన్నో ధర్నాలు ఆందోళనలు చేపట్టినట్లు తెలుస్తోంది.



అంబికా లక్ష్మీనారాయణ తొలుత హిందూపురం ఎంపీగా పోటీ చేయాలని ఆసక్తి ఉన్నప్పటికీ కొన్ని ఈక్వేషన్స్ కారణంగా ఆయనకు అనంతపురం కూటమి పార్టీ తరఫున టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో అనంతపురం పార్లమెంటు నుంచి పోటీ చేసి ఒక లక్ష 88 వేల మెజార్టీతో విజయం సాధించారు. అనంతపురం పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను కలుపుకుని ప్రతి కార్యక్రమానికి హాజరవుతూ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ శ్రీకారం చుడుతున్నారు. అలాగే గత 6 నెలల నుంచి పార్లమెంటు సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ అనంతపురం జిల్లాలో ఉన్న సమస్యలపై పలుమార్లు పార్లమెంట్లో అంబికా ప్రస్తావించారు. ముఖ్యంగా అనంతపూర్ జిల్లాలో రైతులు బొప్పాయి, చీనీ, అరటి పంటలు ఎక్కువగా పండిస్తారు. ఆ పంటలను వాహనాల ద్వారా ఢిల్లీ, మహారాష్ట్ర, కలకత్తా, ప్రాంతాలకు పండించిన పంటలను వాహనాల్లో తీసుకెళ్లాలంటే మూడు రోజుల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో అనంతపూర్ జిల్లాలో రైతులకు ఒక రోజుకు 2000 టన్నుల నుంచి 3 టన్నుల వరకు పండ్లను ఇతర రాష్ట్రాలకు వాహనాల్లో తీసుకెళ్లాలంటే రిస్క్ తో కూడిన విషయమని అందువల్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు లతో చర్చించి అనంతపూర్ జిల్లాలో హార్టికల్చర్ ఎగుమతులకు విమానాలలో ఆ ఉత్పత్తులను తరలించడానికి ఒక ఎయిర్పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర పెద్దలతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చర్చించినట్లు తెలుస్తోంది. పండ్ల ఎగుమతులతో పాటు, ప్యాసింజర్స్, ఏవియేషన్ ట్రైనింగ్ ఇవ్వడానికి అక్కడే ఒక సెంటర్ ను ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రులతో ఎంపీ మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇటీవల తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ముంబాయికి అక్కడి నుంచి షిప్పుల ద్వారా ఇరాకుకు అరటి ఉత్పత్తులతో వెళ్లే బనానా రైలు ప్రారంభోత్సవంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ రైలు ఏర్పాటుకు ఎంపీ ఎంతో కృషి చేసినట్లు తెలుస్తోంది. అలాగే అనంతపురం నగరంలో విపరీతంగా రద్దీ పెరగడంతో వద్ద దేవరకొండ ఉండడంవల్ల అనంతపురం నగరం పడమర స్థలాలు అయినా రుద్రంపేట, బళ్లారి రోడ్డు, కళ్యాణ్ దుర్గం రోడ్ల వైపు ప్రజలు ముగ్గు చూపడంతో అక్కడ గృహ సముదాయాలు పెరగడంతో అనంతపురం నగరంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో ఇటీవల ఢిల్లీలో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అనంతపూర్ నగరంలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రస్తావించడం జరిగింది. ఈ విషయంపై కేంద్ర మంత్రులు ప్రత్యేక దృష్టి పెట్టి అనంతపూర్ నగరంలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఎన్ హెచ్ 44 కు లింకు కలిపే విధంగా రింగ్ రోడ్డు నిర్మించాలని ఎంపీ కేంద్ర మంత్రులతో అధికారులతో మాట్లాడినట్లు తెలిసింది. అలాగే అనంతపూర్ జిల్లాలో పరిశ్రమలు రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎంపీ పలుమార్లు మాట్లాడినట్లు త్వరలో గార్లదిన్నెలో, కూడేరు ఇతర ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తద్వారా వేలమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తీవ్రంగా కృషి చేస్తున్నారు. అలాగే అనంతపూర్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయడానికి ఢిల్లీలో పార్లమెంట్లో ఈ అంశంపై ఎంపీ ప్రత్యేకంగా మాట్లాడారు. అలాగే అనంతపూర్ జిల్లాలో రైల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో పలుచోట్ల రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేయడానికి రైల్వే అధికారులతో ఎంపీ చర్చించారు. అలాగే రాజధాని ఎక్స్ప్రెస్ , మిగతా సూపర్ ఫాస్ట్ ట్రైన్స్ అనంతపురం నగరంలో నిలవడానికి రైల్వే అధికారులతో ఎంపీ చర్చించారు. అలాగే అనంతపురం నుంచి బెంగళూరుకు ప్రయాణికులు వెళ్లడానికి ప్రత్యేక రైలును త్వరలో మొట్ట మొదటిసారిగా అనంతపురం రైల్వే స్టేషన్లో నూతన రైలును ఎంపీ, మంత్రులతో ప్రారంభించినట్లు తెలుస్తోంది. అలాగే ఇటీవల ఇండియన్ ఆయిల్, బిహెచ్ఇఎల్, ఓఎన్జిసి కంపెనీ ప్రతినిధులతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సమావేశమై అనంతపురం జిల్లాలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని ఎంపీ కోరారు. దీంతో ఒక్కో కంపెనీ ప్రతినిధి 20 వాటర్ ప్లాంట్లను గ్రామాల్లో ఏర్పాటు చేయడానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ శ్రీకారం చుడు తున్నారని అలాగే గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు ప్రజలకు కల్పించే విధంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృషి చేస్తున్నారు. అలాగే ఇటీవల విజయవాడలో వరదలు రావడంతో ఆ ప్రాంత వాసులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో ఎంపీ వరద బాధితుల సహాయార్థం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుమారుడుఅంబికా వీక్షిత్ ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు.అంబికా ఫౌండేషన్ ద్వారా పలుసేవ కార్యక్రమాలు అంబికా లక్ష్మీనారాయణ గత 20 ఏళ్ల నుంచి అంబికా ఫౌండేషన్ ట్రస్టును ఏర్పాటు చేసి ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అనంతపూర్ జిల్లాలో హిందూపురం, అనంతపురం ప్రాంతాల్లో తమ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి తగిన ఆర్థిక సహాయాన్ని చేస్తున్నారు. అలాగే వృద్ధులకు, అనాథలకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు అందజేస్తున్నారు. అలాగే పదవ తరగతి , ఇంటర్ తరగతుల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నారు. అలాగే వారికి స్కాలర్షిప్లు కూడా ఇస్తున్నారు. ఒకపక్క ప్రజా ప్రతినిధిగా ఉంటూ, మరో పక్క అంబికా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో ఎంపీ అంబికా మంచి గుర్తింపు పొందారు. మృదు స్వభావిగా, స్నేహశీలిగా, నిరాడంబరుడుగా ఉంటూ ఎంపీ అంబికా ప్రజల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

## రహదారి మధ్యలో ఇనుప స్తంభాలను తొలగించాలని. ఎమ్మెల్యే ఆనందరావుకి వినతి





**అమలాపురం. నవంబర్24. . (నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామపంచాయతీ పరిధిలోని కందులపాడు కాలనీలో అన్ని కులాలు గల 400 మంది ప్రజలు ఈ కాలనీలో జీవిస్తున్నారు ఈ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు మధ్యలో ఇనుపు స్తంభాలు ఉండటం వలన ఈ కాలనీలో మేము రాకపోకలకు చాలా ఇబ్బందులు గురవుతున్నామని. అనారోగ్యంగా ఉన్న రోగులను హాస్పెటల్ కి తీసుకు వెళ్దాం అన్నా వాహనాలు వెళ్లేందుకు అడ్డుతో కాలనీవాసులు నానా ఇబ్బందులు పడుతున్నామని. ఈ సమస్యపై గత ఎనిమిది నెలల నుంచి అధికారులకు విన్నవించిన కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన పట్టించుకునే నాధుడే లేదని మహిళలు ఆదివారం అమలాపురం శాసనసభ్యులు ఐతాబత్తుల ఆనంద్ రావుకి కాలనీవాసులు విన్నవించి వినతి పత్రం సమర్పించి మార్గ మధ్యలో ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి మాకు రాకపోకలు ఇబ్బంది లేకుండా చేయమని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్య పరిష్కారం చేస్తానని అనడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మంజుల పద్మ శోభ. వెంకటలక్ష్మి .రాణి. సూర్యలక్ష్మి .రుక్మిణి .అమలాపురం నియోజకవర్గ బీఎస్పీ ఇన్చార్జ్ పోలమూరి మోహన్ బాబు. పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు. రేవు తిరుపతిరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన మన్నె రామారావు

**మేదరమెట్ల, నవంబర్ 25 (నవభూమి)** మేదరమెట్లలో సోమవారం ప్రకాశం జిల్లా మాజీ టిడిపి ఉపాధ్యక్షుడు మన్నె. రామారావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన "ఎకో బ్లూ" ఫిల్లింగ్ స్టేషన్ ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇంత పెద్ద ఫిల్లింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేసినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటికే 19 ఫిల్లింగ్ స్టేషన్ లను నిర్మించామని యజమాని వై.యస్ బాబు తెలిపారు. కార్యక్రమంలో మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ,ఉప సర్పంచ్ దుర్గారావు,మాజీ సర్పంచ్ సుబ్బారావు,యుగంధర్,ప్రసాద్,బి రామారావు, సిద్ధార్థ చిన్న, శ్రీనివాసరావు, ఏ స్కేల్ తదితరులు పాల్గొన్నారు.





### ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. కోటిపైగా చెక్కులు

# అందజేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్










**బల్లికురవ, నవంబర్ 25 (నవభూమి)** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బల్లికురువ మండల ఎంఆర్ఓ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం అద్దంకి నియోజకవర్గం లోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ క్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అద్దంకి నియోజకవర్గంలోని సుమారు 33 మందికి రూ. 28 లక్షలకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 22 మందికి రూ. 83 లక్షలకు పైగా ఎల్ఓసీలు అందజేసినట్లు తెలిపారు. నేడు 57 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 71 లక్షలకు పైగా చెక్కులు అందజేయగా మరో 11 మందికి రూ. 30 లక్షల మేరకు ఎల్ఓసీలు అందజేసినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అద్దంకి ప్రజలకు ఆర్థిక సాయంగా రూ. 2 కోట్లకు పైగా చెక్కులు ఇచ్చినట్లు మంత్రి రవి కుమార్ పేర్కొన్నారు. దీని ద్వారా 123 మంది లబ్ధి పొందినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నా... పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని సర్వ నాశనం చేసిందని మంత్రి విమర్శించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను అనారోగ్యాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. నాడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను విడుదల చేయడం పూర్తిగా ఆపేశారని మండిపడ్డారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం పేదవాని ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చంద్రబాబు నాయుడు ఎంతో మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం మంచి ప్రభుత్వం మాత్రమే కాదు మనసున్న ప్రభుత్వం అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, అధికారులు, ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతాంగం,కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం

- **నేడు దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయండి**

**మాడుగుల నవంబర్ 25 నవభూమి** మండలంలో శంకరం పంచాయతీ లో బొడ్డ రేవు గ్రామంలో రైతాంగం , కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం కరపత్రాలు పంచుతూ , ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.భవాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్రంలో బిజేపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రైతు, కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు వ్యతిరేకమైన విధానాలు అమలు చేస్తుంది. కార్పొరేట్లకు లొంగి కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది. అదే దారిలోనే రాష్ట్రం లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వ%శీ% రాష్ట్రంలో అదే విధానాలు అమలు చేస్తున్నాయి.అందుకని నేడు అనకాపల్లి నెహ్రూ చౌక్ వద్ద మహా ధర్నా జయప్రదం చేయాలని కార్మికులకు కనీస వేతనం నెలకు 26,000 అమలు చేయాలని, కార్మికులకు నష్టమైన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, 2021 లో రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా మూడు రైతుల నల్ల చట్టాలు రద్దు అయ్యాయి. డాక్టర్ ఎం ఎస్ స్వామనాథం సిఫారసులు ప్రకారం సి.2ం50 సూత్రాన్ని అమలు చేయడం లేదు. రైతులు చేసిన అప్పులు తీర్చలేక , ఆత్మహత్య చేసుకునే టటువంటి పరిస్థితి కూడా ఏర్పడుతుంది. రైతులు పండించిన పంటకు ఉత్పత్తి ఖర్చు కుటుంబ శ్రమ విలువకు మరో 50% కలిపి కనీసం మద్దతు ధర చట్టం చేయాలి. కౌలు రైతులకు యజమాని సంతకం లేకుండా గుర్తింపు కార్డులు రుణ సౌకర్యం అమలు చేయాలి. రైతులకు వ్యవసాయ కార్మికులకు ప్రతినెల పదివేల రూపాయలు పెన్షన్ గా ఇవ్వాలి. రైతుల పంటకు రుణమాఫీ చేయాలి. కేరళ వామపక్ష ప్రభుత్వం తరహా దేశవ్యాప్తంగా రుణం విమోచన చట్టం చేయాలి. విశాఖ డైరీ తగ్గించిన పాలు ధర వెంటనే పెంచాలి. రైతులు బోనస్ చెల్లించాలి. 2022 విద్యుత్తు సవరణ చట్టం రద్దు చేయాలి ఫ్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని రద్దు చేయాలి.జిల్లాలో మూసేసిన షుగర్ ఫ్యాక్టరీలు వెంటనే తెరిపించాలి.గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి. ఉపాధి హామీ పథకంలో 600 కూలి, 200 వందల రోజులు పని కల్పించాలి. పెరుగుతున్న నిత్యవసర ధరలు తగ్గించాలి. విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి. ప్రజలపై విద్యుత్ భారాలు మోపొద్దు. రైతులకు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు వెంటనే చెల్లించాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోర్రా దేవదాసు , కొర్రా విజయశాంతి , కోర్రా నాగార్జున , ముప్పల పాలమ్మ , ముప్పల కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ





**మణికేశ్వరం, నవంబర్ 25 ( నవభూమి)** అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. చివరి కార్తీక సోమవారం కావడంతో ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో ప్రసాద(పులిహోర)పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఈఓ వాసు బాబు,ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ కరిముల్లా ముత్తంశెట్టి అశోక్,మౌలాలి అబ్దుల్లా,మేకల ఆదినారాయణ, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు పార్థివ దేహానికి నివాళులర్పించిన.. డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా

**మర్రిపూడి, నవంబర్ 25 (నవభూమి)** మర్రిపూడి మండలం వేమవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ స్నేహశీలి, మృదుస్వభావి జాగర్లమూడి రామారావు ఆకస్మిక మృతి తీరని లోటు అని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు, రామారావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సైదా, ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ రామారావు గత 30 సంవత్సరాల నుంచి తనతో స్నేహ సంబంధం కలద ని తను వయసులో తనకంటే పెద్దవాడైన అన్నదమ్ములు గా కలిసిమెలిసి ఉండే వారమని ఆయన అన్నారు . జాగర్లమూడి రామారావు స్నేహశీలి అందరితో సాన్నిత్యం గా ఉండే వ్యక్తి అంటూ కనిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ దేవరపల్లి సుబ్బారెడ్డి అన్నారు, ఈ సందర్భంగా రామారావు కుటుంబానికి ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు సైదా,సుబ్బారెడ్డిలు.



# జెండర్ ఆధారిత హింసపై వ్యతిరేక ర్యాలీ..ఏపిఎం కోటేశ్వరరావు



**అద్దంకి,నవంబర్ 25 (నవభూమి)** అద్దంకి పట్టణంలోని వెలుగు కార్యాలయం నందు సోమవారం జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా సంఘాలలోని వివోఏలు లింగ వివక్ష పై సంఘంలోని మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాల్యవివాహాలు, గృహహింస వంటి వాటిని గురించి పూర్తిగా వివరించాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీఎం కోటేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసిలు, వివో ఏలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# అనుమతులు లేని అక్రమ ఆర్కా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్




**కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం నవంబర్25** పెట్రోల్ బంక్ పక్కనే పెద్ద ఎత్తున నిర్మాణం. గత ప్రభుత్వం నాయకుల అండదండలతో నిర్మాణం పూర్తి చేశారు.ప్లానింగ్ అప్రోవల్స్ లేవని విజయవాడ సి.ఆర్.డి.ఏ అధికారులు వచ్చినా వెనక్కి పంపిన గత పాలకులు.ప్రేక్షక పాత్రలో అగ్నిమాపక,టౌన్ ప్లానింగ్ సిబ్బంది.గుడివాడలో గ్రౌండ్ ప్లస్ టూ ఫ్లోర్స్ కి మాత్రమే అనుమతులున్నా రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణాలు. ఫైర్ సేఫ్టీ నియమ నిబంధనలు పట్టించుకోకుండా నిర్మాణ స్వేచ్ఛను ఇస్తున్న ఫైర్ డిపార్ట్మెంట్.గత పాలకుల అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తే వాటిని ప్రారంభిస్తున్న కూటమి నాయకులు.గుడివాడ జి.వి మాల్ లో అగ్ని ప్రమాదం జరిగినా చర్యలు శూన్యం. కొందరు వ్యాపారుల స్వార్ధానికి వందల మంది సామాన్య ప్రజల ప్రాణాలు పణంగా పెడుతున్న వైనం. అక్రమ కట్టడాలు,ఫైర్ సేఫ్టీ పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోమని ఆదేశాలు ఇచ్చినా చర్యలు శూన్యం

# సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

**బాపట్ల–నవభూమి:** రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సూచించారు. జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశమయ్యారు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి డిసెంబర్ ఏడో తేదీన హాజరుకానున్నారని కలెక్టర్ చెప్పారు. అధికారిక సమాచారం వచ్చినందున అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. ఎక్కడా ఎలాంటి సమస్యలు రాకుండా సమగ్ర ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు అందుతాయన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టాల్సిన పనులను వివరించారు. సీఎం పర్యటనకు పది రోజుల గడువు ఉన్నందున మంచి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్ డి ఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలి: ఎంపిడిఓ



**మాడుగుల నవంబర్ 25 నవభూమి** మండలం లోని ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సూర్య ఘర్ పథకం కింద సబ్సిడీ పై అందిస్తున్న సోలార్ విద్యుత్ కనెక్షన్ లు ప్రతి గ్రామం లో , ప్రతి ఇంటికి అందే విధంగా గ్రామ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ వెంకట రాజారాం , ఎంపిడిఓ కె.అప్పారావు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో గ్రామ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లోని ప్రతి గ్రామం లోని ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఒక కిలో వాట్ కు 60000 ఖర్చు అయితే 30000 ప్రభుత్వం సబ్సిడీ కింద చెల్లిస్తుందని తెలిపారు.ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. కావున ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.

# సైనికులకు మనమంతా సహకరిద్దాం

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల–నవభూమి:** దేశ సరిహద్దులలో ప్రాణాలకు తెగించి, దేశానికి ప్రజలకు అండగా నిలుస్తున్న సైనికులకు అన్ని విధాలుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఐఏఎస్ తెలిపారు. సైనికుల సహాయార్థం నిధుల సేకరణలో భాగంగా రూపొందించిన స్టిక్కర్లను సోమవారం ఆయన ఆవిష్కరించారు. దేశ సరిహద్దులు, ప్రకృతి విపత్తులలో ప్రజలను రక్షించడానికి సైనికులు అందిస్తున్న సేవలు మరువలేనివని కలెక్టర్ చెప్పారు. వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలను, దేశ భద్రతను కాపాడుతున్నారన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు విడిచిన సైనిక కుటుంబాలకు మరియు ఉద్యోగ విరమణ చేసిన సైనికులకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు విడిచిన సైనికులకు డిసెంబర్ 7వ తేదీన ఆర్మీ ఫ్లాగ్ డే లో నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాల సహాయార్థం విరాళాల సేకరణ జరుగుతుందన్నారు. ఇటీవల బాపట్ల జిల్లాకు చెందిన సైనికులకు నివాళు లర్పిస్తామన్నారు. సైనిక కుటుంబాల సహాయార్థం నిధుల సేకరణ నిమిత్తం జిల్లా సైనిక సంక్షేమ శాఖ వారు రూపొందించిన 2/- లు మరియు 5/- లు విలువ గల ఆర్మ్డ్ ఫోర్స్ యంత్రాలు, చిహ్నాల స్టిక్కర్లను ఆయన విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ ఆ స్టిక్కర్లు కొనుగోలు చేసి సహకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి గుణశీల, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

## కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల నవభూమి–:** రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్ లో భారత రాజ్యాంగం పీఠికను ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 26వ తేదీన రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలో ప్రదర్శన ఉంటుందన్నారు. తదుపరి వేడుకలు జరుగుతాయని, జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వం తీసుకురావడానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. స్వాతంత్రం రాగానే రెండేళ్లకు పైగా కష్టపడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదించడంతో రాజ్యాంగ అమల్లోకి వచ్చిందన్నారు. నాటి నుంచి వేడుకలు జరుపుకోవడం శుభ పరిణామన్నారు. నేడు దేశంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. ప్రజలలో జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, సౌభాగ్యత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంతో ప్రతి ఏటా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. ప్రజలలో జాతీయ భావం పెరగాలన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశ రాజ్యాంగ ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ప్రజల హక్కుల పరిరక్షించడం, శుభిక్షంగా జీవించే అవకాశాలను మన రాజ్యాంగం కల్పిస్తుందన్నారు. భారత రాజ్యాంగం గొప్పతనాన్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలు జరిగితే సహించను

- పద్ధతి మార్చుకోకుంటే ఇంటికి వెళ్ళటమే
- జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల నవభూమి–:** మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలు జరిగితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. బాపట్ల మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్షా సమావేశం సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగింది. మునిసిపాలిటీలోని ఉద్యోగులు జవాబుదారితనం, బాధ్యతతో పారదర్శకంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. మున్సిపాలిటీ నుంచి ప్రజలకు మంచి సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజల సంతృప్తిని మరింత పెంచేలా చూడాలన్నారు. మీరు ప్రభుత్వం నుంచి వేతనాలు తీసుకుంటున్నందుకు కష్టపడి పని చేయండి, మంచి పేరు సంపాదించుకోవాలని హెచ్చరించారు. చట్టబద్ధంగా పన్నులు చెల్లించడానికి వచ్చే పౌరుల నుంచి నగదు వసూలు చేయడం దుర్మార్గమైన చర్య అని అసహనం వ్యక్తం చేశారు. పలు ఆరోపణలు వస్తున్నాయని, ఉద్యోగులు పద్ధతి మార్చుకోకపోతే ఇంటికి వెళ్లడం తప్పదన్నారు. అభివృద్ధి పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని మందలించారు. నిధులు లేకపోతే ప్రభుత్వానికి నివేదిక పంపాలి, లేదా నిధులు తెప్పించేందుకు కలెక్టర్ కి వివరించాలన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి రెండో చెరువు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణానికి ప్రధాన సమస్యగా మారిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉందన్నారు. అమృత్ పథకం కింద ట్యాంక్ ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలన్నారు. పట్టణ అభివృద్ధికి సూక్ష్మ ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ప్రజలకు ఆహ్లాదాన్ని కల్పించేలా పార్కులు అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికీ మనుగడలోఉన్న పార్కులు అభివృద్ధి, నూతన పార్కుల ఏర్పాటుపై ప్రణాళిక రూపొందించాలన్నారు. తద్వారా పర్యావరణం మెరుగుపడటమే గాకుండా ప్రజలకు ఆహ్లాదాన్ని కల్పిస్తుందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రజల అవసరాలకు తగినట్టుగా సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలని కలెక్టర్ చెప్పారు. పారిశుద్ధ్యం లేక దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, తద్వారా



ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. మురుగునీటి కాల్వలు పూడిక తీత లేక, ఎక్కడబడితే అక్కడ చెత్త ఉండడంతో పట్టణంలో దుర్గంధం వెదజల్లుతున్నన్నారు. ప్రతిరోజు 65 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని, చెత్త నుంచి సంపద సృష్టించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సంబంధిత ఏజెన్సీలు నిబంధనల పాటించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పట్టణంలో చెత్త లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలన్నారు. అప్పుడే పురపాలక సంఘంపై ప్రజలలో మంచి అభిప్రాయం ఉంటుందన్నారు. రహదారులు, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ సమర్థంగా చేపట్టాలన్నారు. మెప్మాలో పలు ఆరోపణలు వస్తున్నాయని, తప్పులు చేస్తే ఎవరిని ఉపేక్షించబోమన్నారు. మహిళల జీవనోపాదులు మెరుగు పడేలా చర్యలు తీసుకోవాలని మార్గ నిర్దేశం చేశారు. పురపాలక సంఘంలోని అధికారులు ఉద్యోగులు నిబద్ధతతో పనిచేసే ప్రజలకు మంచి సేవలు అందించాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ప్రజలకు మంచి సేవలతో మేలు చేయాలనే దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. పలు విభాగాల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులో..పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో

# పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- పవిత్ర కార్తీక మాసంలో విరివిగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం సంతోషంకరం: ఎమ్మెల్యే రాము



**గుడ్లవల్లేరు నవంబర్ 25:** పవిత్ర కార్తీక మాసంలో విరివిగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం సంతోషకరమని.. మహాదేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలో సోమవారం జరిగిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రామాలయ మండపం శంకుస్థాపన పూజలు చేసిన ఎమ్మెల్యే రాము, ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి.. నూతనంగా నిర్మించిన పుట్లమ్మ తల్లి దేవస్థాన మండపాన్ని ప్రారంభించి.. భక్తులు వెల్లంకి ఉమా శంకర్ దంపతులచే జరుగుతున్న గంగానమ్మ దేవాలయ శిఖర ప్రతిష్ట పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. గ్రామంలో ఎంతో వైభవంగా జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎక్కడైతే సామూహికంగా దైవ కార్యక్రమాలు జరుగుతాయో.. ఆ ప్రాంతాలు దేవుని ఆశీస్సులతో సుభిక్షంగా ఉంటాయని రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు టిడిపి నాయకులు వీరమాచినేని శివ ప్రసాద్, రత్నాకర్, నాగ జయరామ్, మురళీకృష్ణ, రాజేష్, వీరమాచినేని జయదేవ్, వల్లభనేని గజేంద్ర, సబ్బా నాగభూషణం, రాజా భుషణం, పోలవరపు నాగకృష్ణ ప్రసాద్, వీరమాచినేని నాగకృష్ణ, చింతపల్లి శివారెడ్డి, పురిటిపాటి సుబ్బారెడ్డి, మండల శివ నారాయణ, వెంకటకృష్ణ ప్రసాద్, పెద్ది కోటయ్య, శ్రీరాములు, పల్లపోతు ఏడుకొండలు, కట్టా కోటయ్య, %౦%. నాగలక్ష్మి ముంగం ఆంజనేయులు, పడమట కొండ, సోమగాని అంకలరావు, శ్రీనివాసరావు, బొడ్డు సుబ్రమణ్యం, సోమగాని గౌతమ్, చొరగుడి కోటేశ్వరరావు, చిన్న బేగ్ పలువురు గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.











## కాటికాపర్లను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలి





**ఎమ్మిగనూరు నవంబర్ 25,(నవభూమి):** చనిపోయిన వారికి స్మశానంలో గుంతలు తీసి పూడ్చే వృత్తిని నిర్వహించే కాటికాపర్లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. చర్మ కళాకారుల మండల ప్రధాన కార్యదర్శి రాజా రమేష్ ,జిల్లా ప్రధానా కార్యదర్శి ఆంథోని, కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ తిమ్మన్న, చిన్నప్ప లు డిమాండ్ చేశారు .కాటికాపర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు, తాహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత కుటుంబ సభ్యులు చనిపోయిన ముట్టు, అంటూ అని దూరం ఉండే సమాజానికి దగ్గరగా చేరి, అంటును భుజాన వేసుకుని వృత్తినే నిర్వహిస్తున్న.. నేటికీ ప్రభుత్వాలు ఒక వృత్తిగా గుర్తించకపోవడం దుర్మార్గమని అన్నారు వెంటనే వృత్తిగా గుర్తించడంతోపాటు, వృత్తినే నిర్వహించే కాటికాపర్ని అందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చాలినంతా స్మశాన వాటిక లేకపోయినా.. గతంలో పూడ్చిన చోటే తిరిగి తవ్వి, వాసనల మధ్యనే రోగాలు వస్తాయ

## మీ కోసం మీ ఎమ్మెల్యే...

## శానిటేషన్ విజిట్ చేపట్టిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**గుడివాడ నవంబర్ 25:** ప్రజా ప్రతినిధి అంటే వారి ఓట్లతో గెలిచి నోట్లు సంపాదించడం కాదని.. వారి సమస్యలు చూసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేసే వాడని ప్రజలు గుర్తించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేస్తున్నారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే రాము..మీ కోసం మీ ఎమ్మెల్యే శానిటేషన్ విజిట్ చేపట్టారు.ప్రజల సమస్యలు తెలుసుకోడానికి ఉదయం అయన స్వయంగా పట్టణంలోని పలు వార్డులలో ద్విచక్ర వాహనంపై పర్యటిస్తున్నారు. వార్డులలో పారిశుధ్య సమస్యలు,తాగునీటి సమస్య లు తెలుసుకుని అధికారులతో మాట్లాడి సత్వరమే సమస్యలను పరిష్కరిస్తున్నారు. పర్యటంలో భాగంగా పలు ప్రాంతాల్లో శానిటేషన్ లోపాలను గుర్తించిన ఎమ్మెల్యే రాము.. సమస్య పరిష్కారానికి కారణమేంటని స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎన్నుకున్న తరువాత కనిపించకుండా పోయే నేతలు ఉన్న ఈ తరుణంలో మంది మర్భలం లేకుండా ఎమ్మెల్యే రాము ఒక్కడే మోటార్ బైక్ పై పట్టణం లో పర్యటిచడం ప్రజలలో రాముపై నమ్మకాన్ని పెంచుతోంది.ప్రజలతో మమేకమవుతూ సమస్యలు తెలుసుకునేందుకు ఉదయపు పర్యటన చేపడుతున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. పర్యటనలో భాగంగా పట్టణాభివృద్ధికి ప్రజల నుండి సూచనలు కూడా తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రధానంగా మనం ఎంతో పవిత్రంగా పూజించే ఆవులను రోడ్లపై వదలడం బాధాకరమన్నారు. రోడ్లపై తిరుగుతున్న ఆవులు వ్యర్థాలను, తినడం వల్ల అవి అనారోగ్యాల పాడవుతున్నాయన్నారు. కొందరి తమ స్వార్ధానికి రోడ్లపై గోవులను వదలడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి వాహనదారులు గాయపడుతున్నారని రాము ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తాను నిర్వహించే పర్యటనల్లో ప్రజలు భాగస్వాములై.. పట్టణాభివృద్ధికి తమ సూచనలు.. సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు.





### ప్రజల జీవన పరిమాణాల మెరుగుపరచడంలో కూటమి

# ప్రభుత్వం కృషి శ్లాఘనీయం

- స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- ఇటలీకి చెందిన కేర్ టు యాక్షన్ సంస్థ సహకారంతో నిర్మించిన మోడ్రన్ అంగన్వాడీ స్కూల్
- ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..ప్రముఖ బాలీవుడ్ యాక్టర్ కబీర్ బేడి
- ప్రజలకు మంచి చేయాలనుకునే సంస్థలకు...
- రాము లాంటి ప్రజా ప్రతినిధుల సహకారం ఎనలేనిది: యాక్టర్ కబీర్ బేడీ










**గుడ్లవల్లేరు నవంబర్ 25:** రాష్ట్రంలోని పేద వర్గాలకు ఆర్థిక ప్రగతిని చేకూర్చేలా కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో.. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అందిస్తున్న సహకారం అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.ఇటలీకి చెందిన కేర్ టు యాక్షన్ సంస్థ సహకారం రూ.30 లక్షల నిధులతో గుడ్లవల్లేరు మండలం ఇందిరానగర్ లో నిర్మించిన అంగన్వాడి ప్రీ ప్రైమరీ పాఠశాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ప్రముఖ బాలీవుడ్ నటుడు కబీర్ బేడి, ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు సోమవారం ఉదయం ప్రారంభించారు.అనంతరం ప్రైమరీ పాఠశాలలోని ఇతర విభాగాలను సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆహ్లాదకరమైన వాతావరణం మరియు సదుపాయాలను నాయకులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా గుడివాడలో ప్రజలకు మంచి చేసే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కేర్ సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కేర్ టు యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న మంచి కార్యక్రమంలో ఇండియా స్టైలిష్ లెజెండరీ యాక్టర్ కబీర్ బేడి గుడ్లవల్లేరు రావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.కేర్ సంస్థ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని.. ప్రజల మంచి కోసం పనిచేస్తున్న వారితో కలిసి నడిచేందుకు తాను సిద్ధం ఉన్నానని సభాముఖంగా ఎమ్మెల్యే రాము ప్రకటించారు.ఎమ్మెల్యే ప్రకటనతో కేర్ సంస్థ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలకు మేలు చేయాలనుకునే తమలాంటి సంస్థలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లాంటి ప్రజాప్రతినిధులు సహకారం ఉంటే... ప్రజలకు మేలు చేసేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉంటుందని బాలీవుడ్ యాక్టర్ కేర్ సంస్థ గ్లోబల్ అంబాసిడర్ కబీర్ బేడి అన్నారు.ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్..కేర్ టు యాక్షన్ సంస్థ గ్లోబల్ అంబాసిడర్ రోమినా పవర్, ప్రతినిధులు రోసారియో జక్కా,టిజియానా స్టాఫోలనీ,పర్వీన్ దుసంజ్,టిజియానా నిన్ని,యారి కారిస్సీ,కార్మెలా లిండా మోండెల్లి,డారియో బియాంచిని,కళామణి, మండల కూటమి పార్టీల నాయకులు పొట్లూరి రవి ,జంగం మోహనరావు,చాపరాల బాలాజీ,వల్లభనేని వెంకట్రావు,బొర్రా నాగేశ్వరరావు వల్లభనేని సుబ్బారావు , పొలవరపు వెంకట్రావు పళ్ళెం నరసింహారావు ,చాపరాల రాజా ,





పరంధామయ్య, దివ్య చౌదరి, శశికళ కళ్యాణపు నవాబు, నాగూర్, శాయన శ్రీహరి, రావాడ గోపాల్, దాసరి మల్లి, తుమ్మపూడి నాని, నాగేశ్వరావు పలువురు మండల ప్రముఖులు, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.